కాలాన్యసత్తి

కె. శ్యామల

తలుపు దగ్గరగా చేరేసి వుంది. తోసుకుని లోపలికి వెళ్లేడు శ్రీధర్. ముందుగదిలో లేదు. వంటిల్లూ పడగ్గదీ చీకటిలో వున్నాయి. వంటింట్లో చీకట్లో వుండే అవకాశం లేదు.ఇక పడగ్గదిలోనే వుండాలి. చీకటి అంటే ఎప్పుడూ ఇష్టమే ఆమెకి.

"రతీ..." గుమ్మంలోంచి అనునయంగా పిలిచి, అలా పిలిచినందుకు తనే ఆశ్చర్యపోయాడు శ్రీధర్. ఆమె పేరు భారతి. 'ఇంటిమేట్ మూమెంట్స్'లో అతడామెను అలా పిలుస్తాడు. మరి ఇప్పుడు అనాలో చితంగా అలా పిలవడం యుద్ధ విరమణకు తెల్ల జండా ఎగరెయ్యడమేనా? అతడి మనసు మందహాసం చేసింది. కాని బుద్ధి భృకుటి ముడిచింది.

జవాబు రాకపోయేసరికి గదిలోకి అడుగుపెట్టి స్విచ్ వుండే చోటుకి చెయ్యిసాచేడు శ్రీధర్.

"దీపం వెయ్యకండి" చీకట్లోంచి వినిపించింది భారతి గొంతు. అంతసేపూ నిశ్శబ్దంగా వుండడం చేతో, గొంతులో బాధ గుదుసుళ్ళు తిరుగుతూండడం చేతో ఆమె గొంతు కొంచెం బొంగురుగా వినిపించింది.

చాచిన చెయ్యి వెనక్కి తీసుకుని నిశ్శబ్దంగా ఆమె పడుకున్న మంచం దగ్గరకి వెళ్ళి నిలబడ్డాడు శ్రీధర్. ఆమెను తాకవచ్చో, తాకకూడదో. ఆమె దానికి సంతోషిస్తుందో, విసుక్కుంటుందో. అసలు తన ప్రస్తుత మానసిక స్థితికి అది ఉచితమో, అనుచితమో నిర్ణయించుకోలేకపోయాడు.

'గ్రోపింగ్ ఇన్ డార్క్‌నెస్' అన్న ఆంగ్ల ప్రయోగం గుర్తొచ్చింది అతడికి. అంటే చీకట్లో వెతుకులాట. సత్సంబంధాలు నెలకొని ఉన్నప్పుడు చీకటిలో అయినా సరిగ్గా చెయ్యి చాచితే మీట అందుతుంది. టక్కున నొక్కితే లైటు వెలుగుతుంది. కాని 'లూజ్ కాంటాక్ట్స్' ఉన్నప్పుడే ప్రమాదం. అందుకే శ్రీధర్ సంకోచించాడు. భార్యమీద చెయ్యివేస్తే షాక్ కొడుతుందో, ప్రసన్నమవుతుందో అంచనా వెయ్యలేక.

అయినా తప్పదు. చీకటితో చెయ్యి కలపడం ఎప్పుడైనా రిస్కే. సాహసించి చెయ్యి వేశాడు.

'టచ్ మి నాట్'లా ముడుచుకుంది భారతి.

శ్రీధర్‌కి క్షణకాలం వైరాగ్యం కలిగింది. మరుక్షణం కోపం వచ్చింది. ఆఫీసు నుంచి అలసిపోయి వచ్చిన భర్తని ఇలాగేనా రిసీవ్ చేసుకోవడం? ఇప్పుడు సమస్య ఆమెది. మంచో చెడో ఆమే చేసింది. తనెందుకు ఇబ్బంది పడాలి?

కాని ఆమె చేసింది మంచో చెడో- ఆమె గతం చీకటిలో వుండడాన తనకి తెలియదు. కాని తను తెలిసి వెలుగులో చేస్తున్నది? 'తను ఆమెను- ఇదివరకే బాధపడు తున్న దానిని- మరింత బాధ పెట్టడం లేదా తన విచిత్ర ప్రవర్తనతో?

మరుక్షణం అతడికి ఆమె మీద జాలి కలిగింది. ఆమె మధ్యాహ్నం భోజనం చేసి వుండదన్న విషయం అప్పుడు స్ఫురించింది అతడికి. ఉదయం తనతో తినలేదు. 'తరువాత తింటాను లెండి' అంది ముభావంగా. తనూ బతిమాలే మూడ్‌లో లేదు అప్పుడు...

ఆమె మీద సానుభూతి అనురాగంగా మారడానికి ఒక్క క్షణం కన్నా ఎక్కువ పట్టలేదు. నిస్సంకోచంగా ఆమె మీద చెయ్యివేసి, 'భోజనం చేసేవా మధ్యాహ్నం?' అని అడిగాడు.

"లేదు" అని వచ్చింది సమాధానం క్షణం తరువాత.

"ఇప్పుడు చేద్దాంలా. లే" అన్నాడు శ్రీధర్ అనునయంగా ఆమె మీద నుండి చేతిని తియ్యకుండా.

"ఈ పూట ... ఇంకా వంట చెయ్యలేదు" గిల్టీగా, టిమిడ్‌గా వుంది భారతి గొంతు.

"పోనీలే ఫరవాలేదు. బయటికి పోయి తిందాం. లేచి తయారవు" మృదువుగా అన్నాడు. తను ఉదారంగా ప్రవర్తించేందుకు అవకాశం కలిగినందుకు సంతోషించాడు.

ఆమె లేచిన అలికిడి లేదు.

ఇంకేం చెయ్యాలో, ఏమనాలో అతడికి తోచలేదు. ఆక్వర్డ్‌గా అలాగే నిలబడ్డాడు. ప్రస్తుతం తనున్న స్థితికి చీకట్లో వుండడమే మంచిదయిందనిపించింది. సహనం కోల్పోకుండా అలా నిలబడి నిరీక్షించడానికే నిశ్చయించుకున్నాడు.

భర్త చెయ్యి పట్టుకుని 'కూర్చోండి" అంది భారతి బుద్ధిగా ఆమె పక్కలో కూర్చున్నాడు శ్రీధర్.

"బాగా ఆకలిగా వుందా?" అనడిగింది.

"నాకన్నా నీకే ఎక్కువ ఆకలిగా వుండాలి"

"నాకు ఆకలికన్నా ఎక్కువ ఆతృతగా వుంది"

"దేనికి?"

"జరిగినదంతా మీకు చెప్పెయ్యడానికి-"

శ్రీధర్ ఒక్క క్షణం మౌనం వహించాడు. "దాని వల్ల ఏమైనా ప్రయోజనం వుంటుందంటావా?" అన్నాడు వుండదన్న భావాన్ని ధ్వనిస్తూ.

"నాకు తప్పకుండా వుంటుంది. నాగుండె తేలిక పడుతుంది. ఇక మీకు కూడా ప్రయోజనం వుంటుందనే అనుకుంటున్నాను. నా గురించిన అపోహ ఏదైనా వుంటే అది తొలగిపోవచ్చు కదా..."

శ్రీధర్ మాట్లాడకుండా ఆలోచిస్తున్నాడు. వారం

పురాణ కథల క్విజ్

భారత రామాయణాలు, పురాణ కథలు ఆధారంగా గీత్‌మాల, విజయవాడవారు నిర్వహిస్తున్న ఈ క్విజ్‌లో పాల్గొని శ్రీ ప్రయాగ రామకృష్ణ చెప్పిన 'భారతంలో చిన్న కథలు' ఆడియో కాసెట్ బహుమతిగా గెలుపొందండి! మీరు చెయ్యవలసిందల్లా—

ఒక పోస్టు కార్డుపై క్విజ్ నెంబరు పేర్కొంటూ, అన్ని ప్రశ్నలకు స్పష్టంగా, క్లుప్తంగా జవాబులు రాసి, మీ పూర్తి చిరునామాను జోడించి మా కార్యాలయానికి గడువు తేదీలోపల పంపడమే!

పురాణ కథల క్విజ్ - 12

* పశుపతి ఎవరు?
* కృష్ణుడి స్పర్శతో తొండ రూపం నుంచి విముక్తుడైన రాజు?
* కైకేయి దాసి పేరు?
* శ్రీకృష్ణుడి నగరం ఏది?
* కంసుడి తల్లి పేరు చెప్పండి?

జవాబులు చేరవలసిన ఆఖరు తేదీ : మార్చి 22

—ఎడిటర్

రోజులైంది. తమ మధ్య ఈ అంతర్యుద్ధం మొదలై. వారం రోజుల క్రితం ఆమె కాలేజీ రోజుల్లోని మిత్రుడు గాంధీ వచ్చాడు. మాటల మధ్య ఇంకో వ్యక్తి ప్రసక్తి రావడం,అతడూ- భారతీ కాస్త ఘాటుగానే ప్రేమించుకున్నారన్న విషయం శ్రీధర్ మాచాయగా గ్రహించడం, ఆ విషయం గురించి ఇదివరకెన్నడూ భర్తకి చెప్పని భారతి కొంచెం కంగారు పడడం జరిగేయి. నిజానికి శ్రీధర్ అనుమానం మనిషిగాని, కుసంస్కారి గాని కాదు. భార్య సౌశీల్యం మీద అతడికి ఏ శంక లేదు కూడా. కాలేజీ రోజుల్లో కాస్త అందంగానూ, చురుగ్గానూ వుండే యువతీ యువకులు ప్రేమించుకోవడమో, ప్రేమించుకున్నామని అనుకోవడమో, ఆ తర్వాత ఉద్యోగాలు, పెళ్లిళ్లు, సంసారాల్లో పడ్డాక ఆ సరదాలన్నీ తీపి గుర్తులుగా మాత్రమే మిగలడమూ- ఇవన్నీ సహజమేనని అతడి అభిప్రాయం. కాని కాని... తన భార్య విషయం వచ్చేసరికి ఆమె గతం చిన్న ముల్లుగా అతడి మనసుని గుచ్చసాగింది. ఆమె కాలేజీ రోజుల్లోని ప్రేమ కథని ఈజీగా తీసుకోలేకపోవడం సిల్లీగా, చైల్డిష్‌గా వుందని తనకే తెలుస్తూంది. కాని అతడి వివేకాన్ని మించిన, సహజాతమైన మానసిక ప్రవృత్తి అతడిని ఇబ్బంది పెడుతూంది. స్నేహితుడు వెళ్లిపోయాక భర్త రియాక్షన్ ఎలా వుంటుందో అని భయపడుతూన్న భారతికి శ్రీధర్ ప్రవర్తనలో నిజంగానే మార్పు కనిపించేసరికి వెంటనే తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సిన అవసరం వుందనిపించింది. కాని ఆమెను ఏమీ చెప్పనివ్వకుండా ఎప్పటికప్పుడు ఘాటు దాటిస్తున్నాడు శ్రీధర్.

భారతి వెల్లకిలా పడుకున్నదల్లా అతడివైపు ఒత్తిగిల్లి, కిందికి జరిగి, అతడి ఒడిలో తలపెట్టుకునే ప్రయత్నం చేసింది. శ్రీధర్ ప్రతిఘటించలేదు "టైలు వెయ్యొద్దూ?" అన్నాడు.

"ఊహూ!"

"మరి కొన్ని విషయాలు వెలుగులోకి వస్తేనే మంచిదేమో?"

భారతి విచారంగా నవ్వింది. "నాకు చీకటంటేనే ఇష్టమని మీకు తెలుసు కదూ? కాని ఎందుకు ఇష్టమో ఎప్పుడూ అడగరేం?"

"ఇప్పుడు చెప్పు"

నా ఉద్దేశ్యంలో - చీకటి అంటే సంపూర్ణ సత్యం. ప్రతి దీపమూ దాన్ని డిస్టర్బ్ చేస్తూంది. దీపం వెలుగులో కొంత సత్యాన్నే చూడగలం. చీకట్లో వున్న మిగతా సత్యం సంగతి తెలియక, మనం చూసినదే నిజమనుకుంటాం."

"నువ్వు చెప్పేది లోకంలో అందరూ అనుకునే దానికి విరుద్ధంగా వుంది" అన్నాడు శ్రీధర్.

"ఔను. నాకు తెలుసు. అయినా ఇది నా అభిప్రాయం. వెలుగులన్నీ కృత్రిమమైనవే. వెలుగులో మనిషి కన్ను పని చేస్తుంది. కంటితో చూసినదే సత్యమన్న భ్రమకు దారితీస్తుంది. అదే చీకటిలో అయితే ఆ భ్రమకు తావు లేదు. మనస్సుతో, ఆలోచనతో, ఇంకా చాలా రకాలుగా సత్యాన్వేషణ చెయ్యవచ్చు..."

"బాగానే వుంది. నీ గురించిన సత్యం కూడా అప్పుడు నేను చీకట్లోనే శోధించాలా?"

"ఔను. కాని మీరు శోధించక్కరలేదు. నేను చెప్పేది వింటే చాలు. నా మీద మీకు నమ్మకం వుంటే చాలు."

"ఉంది"

అప్పుడామె భర్తకు తన కథంతా చెప్పింది. బాల్యం, కౌమారం, యౌవనం, ప్రేమ, పెళ్లి- అన్నీ.

అతడామెను పూర్తిగా దర్శించాడు, చీకట్లోనే ఆమెపై మచ్చలేని మమకారాన్నీ ప్రదర్శించాడు, చీకట్లోనే.



సైబాల్

పుండ్లు,చిడ,రణగడ్డలు,కాల్పులు,
నరుసులు,గజ్జి,తామర,వరువులు,
మొదలైనవాటికిఅమోఘముగాపనిచేయును.

Mfrs: THE SOUTH INDIAN MFG Co, MADURAI.

Stockists: SEETHARAMA GENRAL STORES (AGENCIES) VIJAYAWADA.

Shree